నిజాయితీ, అంకితభావంతో మెలగాలి

విశాలాంధ్ర-గుంటూరు : ఫార్మసీ వృత్తి పట్ల విద్యార్థులు నిజాయితీగా, అంకితభావంతో మెలగాలని లైలా గ్రూప్ కంపెనీల సీఎండీ గోకరాజు గంగరాజు సూచించారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని డిపార్ట్ మెంట్ ఆఫ్ ఫార్మసీ, అఖిల భారత విద్యార్థి పరిషత్(ఏబీవీపీ), విజ్ఞాన్స్ ఫార్మసీ కళాశాలల సంయుక్త ఆధ్వర్యంలో 'రీసెంట్ ట్రెండ్స్ ఇన్ ఫార్మాస్యూటికల్ అండ్ అప్లైడ్ సైన్సెస్ ఫర్ గ్లోబల్ డెవలప్‌మెంట్' అనే అంశంపై రెండు రోజుల పాటు జరిగిన ఫార్మా విజన్-2కే24 అనే మొట్టమొదటి రాష్ట్రస్థాయి కాన్ఫరెన్స్‌ను ఆదివారం ఘనంగా ముగించారు. ముఖ్య అతిథిగా హాజరైన గోకరాజు గంగరాజు మాట్లాడుతూ ప్రపంచంలోని వివిధ ప్రాంతాల నుంచి తగినంత జ్ఞానం, నైపుణ్యాలను పొంది భారతీయ జనాభాకు ప్రయోజనం చేకూర్చేలా చూడాలని విద్యార్థులకు సూచించారు. జీవితంలో విజయం సాధించడానికి కృషి, క్రమశిక్షణ, పని పట్ల ఉండాల్సిన నిబద్ధత గురించి నొక్కి చెప్పారు. కాన్ఫరెన్స్‌లో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన మౌఖిక, పోస్టర్ ప్రదర్శనలు, క్విజ్ పోటీలు, ఇంటరాక్టివ్ టెక్నా లజీ ప్రదర్శనలు, ఆవిష్కరణ ప్రదర్శనల కోసం వివిధ ఫార్మసీ సంస్థల నుంచి 600 మందికి పైగా విద్యార్థులు పోటీలలోపాల్గొన్నారు. విజేతలకు ప్రశంసాపత్రాలతో పాటు మొదటి బహుమతి రూ. 8000, రెండవ రూ.6000, మూడవ రూ.4000 నగదు బహుమతులను అందజేసారు. కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, కేంద్ర కార్యవర్గ సభ్యుడు చిరిగె శివకుమార్, బెంగళూరులోని ప్రభుత్వ ఫార్మసీ కళాశాలకు చెందిన ఎస్.రామచంద్రశెట్టి, ఎస్ఆర్‌సీ ల్యాబరేటరీస్ ఎండీ వై.రామచంద్రారెడ్డి, వర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ పాల్గొన్నారు.

తెనాలి కళారంగానికి వన్నె తీసుకొస్తా

- వైసీపీ పార్లమెంటు అభ్యర్థి రోశయ్య

విశాలాంధ్ర-తెనాలి : జర్నలిస్టుల కోరిక మేరకు తెనాలిలో ప్రెస్‌క్లబ్ ఏర్పాటు చేస్తానని, అదేవిధంగా కళలకు కాణాచి అయిన కళా రంగాన్ని ప్రోత్సహించి అభివృద్ధిలోకి తీసుకువస్తానని వైసిపి గుంటూరు పార్ల మెంటు అభ్యర్థి కిలారు వెంకట రోశయ్య అన్నారు. ఆదివారం తెనాలి లోని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు కనపర్తి రత్నాకర్ స్వగృహంలో జరిగిన జర్నలిస్టుల ఇష్టాగోష్ఠి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాజధానికి 1500 ఎకరాలు సరిపోతాయని, 55 వేల ఎకరాలు అవసరం లేదని కేవలం రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేసుకోవడానికే అమరావతిని ఎంచుకున్నారన్నారు. తమ నాయకుడు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తీసుకున్న కర్నూలు,విజయవాడ, విశాఖపట్నం మూడు రాజధానుల నిర్ణయం భవిష్యత్తులో ప్రాంతాలవారీగా వివాదాలు రాకుండా ఉంటాయన్నారు. ముందుగా తెనాలి, గంగానమ్మ పేటలోని శ్రీగంగానమ్మతల్లి దేవస్థానంలో తెనాలి శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్, ఎంఎల్‌సి ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, ఎంపీ అభ్యర్థి కిలారి రోశయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వైసీపీ మహిళా జిల్లా జనరల్ సెక్రటరీగా హేమలతా రెడ్డి ఎంపికపై హర్షం

విశాలాంధ్ర-ఫిరంగిపురం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గుంటూరు జిల్లా మహిళా విభాగం నుంచి ఫిరంగిపురం మండలానికి చెందిన ఎంర్రెడ్డి హేమలతారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎంపిక చేసినట్లు తాడికొండ సమన్వయకర్త మేకతోటి సుచరిత కార్యాలయ సిబ్బంది శనివారం తెలియజేశారు. దీర్ఘకాలంగా వైసీపీ అభ్యున్నతికి కృషి చేస్తూ మండల, జిల్లా ప్రజల మన్ననలు పొందిన హేమలతారెడ్డి సేవలను పార్టీ నేతలు గుర్తించారు. హేమలతా రెడ్డి ఎంపిక పట్ల మండల నాయకులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. హేమలతారెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో జగన్ మోహన్ రెడ్డి విజయానికి పాటుపడతానని, పార్టీ నాయకులందరితో కలిసి మండల ప్రజల సమస్యల పరిష్కారానికి నిత్యం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ పదవికి ఎంపిక చేసిన మేకతోటి సుచరితకు, మండల పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

మతోన్మాద బీజేపీ కూటమిని ఓడించాలి

విశాలాంధ్ర-మంగళగిరి : మతోన్మాద బీజేపీ కూటమిని ఓడించాలని, నిరంకుశ వైసీపీని ఓడించాలని, సీపీఎం, ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య పిలుపునిచ్చారు. ఆదివారం ఆత్మకూరు గ్రామంలో సీపీఎం విస్తృత సమావేశం సీనియర్ నాయకులు ముసలి పకీరయ్య అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న వి.కృష్ణయ్య మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఎన్నికల బాండ్ల రూపంలో కోట్లాది రూపాయల అవినీతికి పాల్పడిందని ఈ విషయాలు ప్రజలకు తెలియకుండా ఉండే దానికోసం ప్రతిపక్ష నాయకులను ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా నిరంకుశత్వంతో అరెస్టు చేస్తుందని విమర్శించారు. పోలవరం ప్రాజెక్టు, రాజధాని నిర్మాణం, కడప స్టీల్ ఫ్యాక్టరీ, దుగ్గరాజుపట్నం పోర్టు, కేంద్ర విద్యాసంస్థలు ఇవేవీ కూడా అమలు చేయకుండా అన్యాయం చేసిందని, నరేంద్ర మోదీ రాజధాని శంకుస్థాపనకు వచ్చి చెంబుడు నీళ్లు పిడికెడు మట్టి ఇచ్చి ఆంధ్రప్రజల ఆత్మగౌరాన్ని దెబ్బతీశారని తెలిపారు. కార్యక్రమంలో ఈమని అప్పారావు, పిల్లల మర్రి బాలకృష్ణ, డి.వెంకటరెడ్డి, ఎం.జ్యోతిబాసు, జేవీ రాఘవులు, ఉద్దంటి దుర్గారావు, పండల ప్రసాదు, చిట్టేల సీతారామాంజనేయులు, వి.సాంబశివరావు, చిట్టేల జనార్ధనరావు, గడ్డం అజయ్ కుమార్, బిత్రా రాంబాబు పాల్గొన్నారు.

క్రీస్తు కృప ప్రజలందరిపై ఉండాలి

విశాలాంధ్ర-గుంటూరు : గుంటూరు తూర్పు నియోజకవర్గం 54వ వార్డు బ్యాంకర్స్ కాలనీలో మట్టల ఆదివారం సందర్భంగా సకినా చర్చ్‌లో జరిగిన ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి మొహమ్మద్ నసీర్ పాల్గొన్నారు. క్రైస్తవులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. నేడు చాలా శుభపరిణామమని క్రీస్తుపై విశ్వాసం, ప్రేరణ గొప్ప శక్తిగా మారి నడిపించే శుభదినమని అన్నారు. ఆ క్రీస్తు కృప ప్రజలందరిపై ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ విజయ్ కుమార్, పూర్ణచంద్రరావు, జి.దేవదాస్, పి.ఆంజనేయులు, వీవీ సుబ్బారావు, జి.బాలకృష్ణయ్య, వి.వెంకట సతీష్, ఆనంద్, గొల్ల ప్రభాకర్, మహంకాళి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

నిలబెడతారా... పడగొడతారా...

- అసంతృప్తులు సహకరించేనా?
- టీడీపీ అభ్యర్థుల్లో ఆందోళన



విశాలాంధ్ర బ్యూరో-గుంటూరు : మరో యాభై రోజులలో సార్వత్రిక ఎన్నికలు జరుగనున్నాయి. గెలుపుకు అవసరమైన ప్రణాళికల్లో టీడీపీ అభ్యర్థులు తలామునకలై ఉన్నారు. పార్టీ సీనియర్ నాయకులతో పాటు ప్రముఖులను కలుస్తూ తమ సహాయ సహకారాలు అందించాలని కోరుతున్నారు. అంతేకాకుండా ఆయా సామాజిక వర్గాలతో పరిచయ కార్యక్రమాలు, ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తున్నారు. పలు నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారాన్ని సైతం ప్రారంభించారు. ఆయా నియోజకవర్గాల్లోని అసంతృప్తులను సైతం కలుస్తూ వారి మద్దతు కోరుతున్నారు. అయితే అసంతృప్తులు వీరికి తమ సహకారాన్ని అందిస్తారా, సఖ్యతగా ఉంటారా అన్నదే ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్నగా మిగిలింది. చాప కింద నీరులా ఉన్న వీరి తీరుతో అభ్యర్థులు ఆందోళనలో పడ్డారు. తమ గెలుపులో అసంతృప్తులు పాత్ర కూడా కీలకంగా ఉంటుందని, వీరి సహకారం లేకుంటే గెలుపు సాధ్యం కాదనే విషయం గత ఎన్నికలు రుజువు చేశాయని గుర్తుచేసుకుంటున్నారు. జిల్లాలోని పలు నియోజకవర్గాల్లో నేటికి అభ్యర్థులకు, పార్టీ శ్రేణులకు మధ్య సఖ్యత లేదనే ప్రచారం జరుగుతోంది. రాజధాని నియోజకవర్గమైన తాడికొండ, పార్టీ అధినేత కుమారుడు, యువ నాయకుడు పోటీ చేస్తున్న మంగళగిరి, టీడీపీకి కంచుకోట అయినా గుంటూరు పశ్చిమ నియోజకవర్గం, గత నాలుగు ఎన్నికలలో వరుసగా ఓటమి పాలౌతూ ఈసారి ఎలాగైనా గెలవాలనే పట్టుదలతో ఉన్న గుంటూరు తూర్పు నియోజకవర్గానికి సైతం అసంతృప్తుల బెడద పొంచి ఉంది. గుంటూరు పార్లమెంట్ పరిధిలో కాపు సామాజికవర్గానికి ఒక సీటు కేటాయిం చాలని లేనిపక్షంలో తమ ఓటుతో బుద్ధి చెబుతామని కాపు సంఘ నేతలు మీడియా ముఖంగానే హెచ్చరికలు చేసిన విషయం విధితమే. అలాగే మంగళగిరి సీటును బీసీలకు కేటాయించాలని ఆ సామాజికవర్గానికి చెందిన నాయకులు తమ గళాన్ని వినిపిస్తూనే ఉన్నారు. ఇక తమకే సీటు వస్తుందని ఆశించి భంగపాటుకు గురైన సీనియర్ నాయకులు తీవ్ర అసంతృప్తిలో ఉన్నారని సమాచారం. పార్టీ గెలుపుకు కృషి చేస్తామని, చంద్రబాబును సీఎం చేస్తామని చెబుతున్నప్పటికీ అవి నోటి మాటగా మిగులుతాయా అనే అనుమానాలు లేకపోలేదు.

సమన్వయం లోపిస్తే...

తెలుగుదేశం పార్టీ ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. అనేక నివేదికలు పరిశీలించి ప్రజాభిప్రాయం మేరకు గెలిచే అభ్యర్థులకే టిక్కెట్లు ఇచ్చామని అధినేత ప్రకటించారు. గుంటూరు జిల్లాలో ఏడు నియోజక వర్గాలు ఉండగా, పొత్తులో భాగంగా తెనాలి జనసేనకు కేటాయించారు. మిగిలిన ఆరు నియోజకవర్గాల్లో టీడీపీ అభ్యర్థులు పోటీలో నిలబడ్డారు. అయితే ఒకటి-రెండు మినహా దాదాపు అన్ని నియోజకవర్గాల్లో అభ్యర్థులకు అసంతృప్తుల తలనొప్పి ఉంది. వీరిని సమన్వయం చేసుకుని అభ్యర్థులు ముందుకు వెళ్ళితేనే గెలుపుకు అవకాశాలు ఉంటాయని, లేనిపక్షంలో ఓటమి తప్పదనే అభిప్రాయం పార్టీ శ్రేణులు, ప్రజల్లో వ్యక్తం అవుతుంది. బయటకు అభ్యర్థుల గెలుపుకు కృషి చేస్తాం, పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని అసంతృప్తులు ప్రకటిస్తున్నప్పటికి అంతర్గతంగా వారు తమకు మద్దతు ఇస్తారా లేదా అనే సందేహాలు తలెత్తుతున్నాయి. వీరందరూ ఏకతాటిపైకి వస్తారా లేదా వేచిచూడాల్సి ఉంది. ఏదిఏమైనా రానున్న ఎన్నికలలో టీడీపీ అభ్యర్థులు గెలుపొందేందుకు అసంతృప్తులను సైతం కలుపుకు వెళ్ళాల్సిన అవసరం ఉందనేది స్పష్టం అవుతుంది.

మైనారిటీలను గుండెల్లో పెట్టుకుంటాం

విశాలాంధ్ర-తాడేపల్లి : టీడీపీ ఐదేళ్ల పాలనలో ఏనాడూ మైనార్టీలపై దాడులు జరగలేదని, వారి సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేశామని, మైనార్టీలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటామని మైనార్టీల విషయంలో వైసీపీ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. ఉండవల్లి నివాసంలో యువనేత లోకేష్ సమక్షంలో 115 కుటుంబాలు టీడీపీలో చేరాయి. లోకేష్ మాట్లాడుతూ భారతదేశంలో మొట్టమొదటిగా మైనారిటీ కార్పొరేషన్ ఏర్పాటు చేసింది తెలుగుదేశం ప్రభుత్వమేనన్న విషయాన్ని ముస్లిం సోదరులంతా గుర్తించాలన్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఏనాడూ మైనారిటీలపై దాడులు జరలేదన్నారు. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇస్లామిక్ బ్యాంకు ఏర్పాటు చేసి పేద ముస్లింలను ఆదుకుంటామని చెప్పారు. మంగళగిరి 13వ వార్డు ఇస్లాంపేటకు చెందిన 50 కుటుంబాలు మాజీ కౌన్సిలర్ వైసీపీ నేత షేక్ బీబీ జాన్, సీనియర్ నేత షేక్ మహబూబ్, షేక్ తాజుద్దీన్, షేక్ అలీ బాషా నేతృత్వంలో టీడీపీలో చేరాయి. ఖాజా గ్రామానికి చెందిన కుక్కమళ్ళ సాంబయ్య ఆధ్వర్యంలో 20 కుటుంబాలు, చినకాకాని గ్రామానికి చెందిన గండికోట శివశంకరరావు ఆధ్వర్యంలో 20 కుటుంబాలు, బళ్ళా విజయ్‌బాబు, కుక్కమళ్ళ మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో 10 కుటుంబాలు, టీడీపీ గ్రామ అధ్యక్షుడు గుమ్మా హరిబాబు ఆధ్వర్యంలో 15 కుటుంబాలు పార్టీలో చేరాయి. లోకేష్ పసుపు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, ముఖ్య నేతలు పాల్గొన్నారు.

సర్వే చేసే సంస్థలుపై క్రిమినల్ కేసులు పెట్టాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రాబోయే ఎన్నికలలో మీరు ఎవరికి ఓటేస్తారంటూ గత వారం నుంచి ప్రతి ఒక్కరి ఫోన్‌కి ఫోన్‌చేసి అభిప్రాయాలు అడుగుతున్నారని, పోటీ చేసే ప్రధాన పార్టీల అభ్యర్థుల పేర్లు చెప్పి సర్వే చేస్తున్నారని ఇటువంటి సర్వే సంస్థలుపై క్రిమినల్ కేసులు పెట్టాలని అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. శివరామిరెడ్డి మాట్లాడుతూ అన్ని నియోజక వర్గాల స్థాయిలో అక్కడ పోటీ చేస్తున్న పార్టీల అభ్యర్థుల వివరాలు చెప్పి తెలుగుదేశం అభ్యర్థికి ఓటు వేసేటట్లయితే రెండు నొక్కండి, వైఎస్సార్‌సీపీ అభ్యర్థికి ఓటు వేసేటట్లైతే మూడు నొక్కండి అంటూ ఐవీఆర్ఎస్ సిస్టం ద్వారా వివరాలు సేకరిస్తున్న వారి పట్ల ఓటర్లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భారత రాజ్యాంగం ఓటింగ్ విషయంలో వ్యక్తిగత గోప్యతను కాపాడుకునే హక్కును ప్రజలందరికీ ఇచ్చిందన్నారు. ఓటింగ్‌లో గోప్యత, భావ ప్రకటనా స్వేచ్ఛలు ప్రజల ప్రాథమిక హక్కుల్లో ఒకటిగా సుప్రీంకోర్టు స్పష్టం చేసిందని, పోటీ చేసే అభ్యర్థులు ఐవీఆర్ఎస్ విధానంలో చేయించే సర్వేలకు ఓటర్లు సహకరించవద్దని ఓటర్లకున్న గోప్యతాధికారాన్ని దెబ్బతీసే ఇటువంటి వ్యవహారాల్ని నిరసించాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు.

నిర్మలమైన ఏసుక్రీస్తు కృప ప్రజలందరిపై ఉండాలి

- తూర్పు వైసీపీ అభ్యర్థి నూరి ఫాతిమా

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : నిర్మలమైన ఏసుక్రీస్తు కృప ప్రజలందరిపై ప్రసరించాలని గుంటూరు తూర్పు నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి షేక్.నూరి ఫాతిమా ఆకాంక్షించారు. ఈస్టర్ పర్వదినం పురస్కరించుకుని స్థానిక సంజీవయ్య నగర్ తెలుగు బాప్టిస్ట్ చర్చి ఆధ్వర్యంలో జరిగిన మట్టల ఆదివారం ర్యాలీలో ఆమె పాల్గొన్నారు. క్రైస్తవ కుటుంబ సోదర, సోదరీమణులందరికీ ఈస్టర్ పండుగ శుభాకాంక్షలు ఆమె తెలియ జేశారు. ఆమె మాట్లాడుతూ నేడు చాలా శుభ పరిణామ దినమని, క్రీస్తుపై విశ్వాసం, ప్రేరణ గొప్ప శక్తిగా మారి నడిపించే శుభ దినమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దుపాటి వంశీ, జీఎంసీ కో-ఆప్షన్ సభ్యులు పూనూరు నాగేశ్వరరావు, దుపాటి సల్మాన్, జేపీ రెడ్డి, పొదిలి శ్రీనివాసరావు, ఎస్సీ సెల్ శాంసన్, చిలకా రమేష్, కావేరి కుమార్, పాల్గొన్నారు.

మెడికల్ షాపుల వ్యాపారులకు సామాజిక బాధ్యత అవసరం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : మెడికల్ షాపుల వ్యాపారులు వైద్యులు ప్రిస్క్రైబ్ చేసే మందులు తమ దగ్గరకు వచ్చే వారికి తమ లాభాలను కొంత తగ్గించుకుని సామాజిక బాధ్యతతో నాణ్యమైన వాటిని మాత్రమే అందించాలని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వి.బ్రహ్మారెడ్డి కోరారు. ది ఆల్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆఫ్ గుంటూర్ డిస్ట్రిక్ట్ 2024-27 సంవత్సరాలకు నూతన కమిటీ ఎంపికతో పాటు సర్వసభ్య సమావేశం స్థానిక బ్రాడీపేట గ్రాండ్ నాగార్జున సమావేశ మందిరంలో ఆదివారం నిర్వహించారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న సీమాంధ్ర డ్రగ్ డీలర్స్ అసోసియే షన్ అధ్యక్షులు పీవీ రత్నం మాట్లాడుతూ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ వ్యాపారులు దేశవ్యాప్తంగా 140 కోట్ల ప్రజల ఆరోగ్యం కోసం లక్షలాది షాపుల ద్వారా అందిస్తున్న సేవలు ప్రభుత్వాలు వ్యాపార దృక్పథంతోనే చూడటం విచారకరమని ఆవేదన వ్యక్తంచేశారు. 2024-27 సంవత్సరానికి జిల్లా అధ్యక్షునిగా గార్లపాటి ఆదినారాయణ, కార్యదర్శిగా కె.చంద్రశేఖరరావు, కోశాధికారిగా బి.వెంకట ప్రసాద్ లతో పాటు కార్యనిర్వాహక సభ్యులను ఎన్నుకున్నారు. సభకు కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కేపీ రంగారావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో పవన్ కుమార్, టీవీ సుబ్రహ్మణ్యం, జిల్లా వ్యాప్తలోని కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

సాధారణ భీమా పెన్షనర్ల సమస్యలుపై ప్రభుత్వం చిత్తశుద్ధి కనపర్చాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రభుత్వ రంగ బ్యాంకులు, భీమా కంపెనీల విశ్రాంత ఉద్యోగులకు ఇస్తున్నట్లే సాధన భీమా విశ్రాంత ఉద్యోగులకు పెన్షన్, ఇతర సదుపాయాలు విషయంలో సమాన త్వాన్ని ప్రదర్శించేటట్లుగా కేంద్ర స్థాయిలో పోరాటం చేస్తున్నట్లు సాధారణ భీమా పెన్షనర్ల సంఘం జాతీయ నాయకులు గురుమూర్తి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక పాండు రంగ నగర్‌లో ఉన్న నవీన విద్యా సంస్థల సమావేశ మందిరంలో 'జిల్లా సాధారణ భీమా పెన్షనర్ల అసోసియేషన్' 2వ వార్షిక సర్వసభ్య సమావేశం నిర్వహించారు. గురుమూర్తి మాట్లాడుతూ సాధారణ భీమా సంస్థలు నాలుగింటిని విలీనం చేయాలని కోరారు. భీమా పరిశ్రమకు రక్షణ కల్పించాలని, సాధారణ భీమా ఉద్యోగుల వేతన సవరణను సత్వరమే చేయాలని ప్రభుత్వంపై పోరాటం చేస్తున్నట్లు పేర్కొన్నారు. సాధారణ భీమా పెన్షనర్లకు ఉద్యోగులకు జీతాలు పెరిగిన పుడు పెన్షన్ అప్డేషన్ ఇవ్వాలని ఫ్యామిలీ పెన్షన్ 30శాతం పెంచాలని జిల్లా సాధారణ సర్వసభ్య సమావేశ మహాసభ ఏకగ్రీవంగా తీర్మానించింది. మహిళా పెన్షనర్లు ఇందిరా ప్రేమ జ్యోతి శారదలను ఘనంగా సత్కరించారు. గద్దె పానకాలరావు సభకు అధ్యక్షత వహించగా మన్నవ సాంబ శివరావు కార్యదర్శి నివేదికను సమర్పించారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పీవీ సుబ్బారావు, కార్యదర్శి సాల్మన్ రాజు, కోశాధికారి కృష్ణా రావు, ఆదినారాయణ, వై.చిన్నపరెడ్డి, జిల్లా విశ్రాంత ఉద్యోగులు మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

యువత రాజకీయాల్లోకి రావాలి

- గుంటూరు ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్

విశాలాంధ్ర-గుంటూరు : స్వచ్ఛ రాజకీయాల కోసం యువత రాజకీయాల్లోకి రావాలని, రానున్న ఎన్నికల్లో గుంటూరు జిల్లా పరిధిలో ఎంపీ అభ్యర్థితో పాటు ఏడు శాసన సభ సెగ్మెంట్ల అభ్యర్థుల గెలుపు కోసం తెలుగుయువత సైనికుల మాదిరిగా శ్రమించి చారిత్రక విజయం దిశగా అడుగులు వేయాలని గుంటూరు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్ర శేఖర్, గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి పిడుగురాళ్ల మాధవి పిలుపు నిచ్చారు. స్థానిక టీడీపీ జిల్లా కార్యాలయంలో గుంటూరు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌తో గుంటూరు జిల్లా తెలుగు యువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ ఆధ్వర్యంలో 'మీట్ అండ్ గ్రీట్' పేరుతో జిల్లా స్థాయిలో తెలుగు యువత ఆత్మీయ సమావేశం జరిగింది. ముఖ్యఅతిథులుగా పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్, గుంటూరు పశ్చిమ టీడీపీ, జనసేన, బీజేపీ అభ్యర్థి గళ్ళా(పిడుగురాళ్ల) మాధవి, టీడీపీ పశ్చిమ నాయకులు కోవెలమూడి రవీంద్ర(నాని) హాజరై రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అనుసరించాల్సిన విధి విధానాలపై తెలుగుయువతకు దిశానిర్దేశం చేసారు. అనంతరం మాజీ ఎంపీ జయదేవ్ గల్లా జన్మదినం సందర్భంగా గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ ఏర్పాటు చేసిన కేకును గుంటూరు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ కట్ చేశారు. అనంతరం పెమ్మసాని మాట్లాడుతూ నేటి యువతలో రాజకీయమంటే నెగిటివ్ అభిప్రాయాలు ఉన్నాయని, ఆ అభిప్రాయాలను పటాపంచలు చేస్తూ యువత రాజకీయాల్లోకి రావాలని తెలిపారు. తాను ఎంపీగా గెలిచి సైరన్ సౌండ్ వచ్చే వాహనాల్లో ప్రయాణించడానికి రాలేదని, తన వంతు సాయంగా యువతకు, ఇతరులకు తోడ్పాటును అందించేందుకు వచ్చామని చెప్పారు. కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ ఫిరోజ్, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు అడకాశ్రీనివాస్‌రావు, జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి షేక్ నాగుల్ మీరాబాబు, కొల్లిమర్లరాము, ఉగ్గిరాల మార్కండేయులు, గాలి శ్రీనివాస్ గౌడ్, పాల్గొన్నారు.

క్షయవ్యాధిపై అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర-తెనాలి : ప్రభుత్వ ఆసుపత్రిలో ఆదివారం ప్రపంచ క్షయవ్యాధి నిర్మూలన దినోత్సవం జరిగింది. క్షయవ్యాధి నిర్మూలన విభాగ వైద్యాధికారి కలగొట్ల రాధిక ఆధ్వర్యంలో మార్త గ్రూప్ ఆఫ్ నర్సింగ్ విద్యార్థులతో కలిసి ర్యాలి నిర్వహించారు. మానవహారంగా ఏర్పడి విద్యార్థులచే టిబి వ్యాధి గురించి ప్రజలకు అవగాహన కల్పించే విధంగా అందె బాటచంద్రమౌళి ప్రతిజ్ఞ చేయిం చారు. డా.కల గొట్ల రాధిక మాట్లాడుతూ క్షయ వ్యాధి ఊపిరితిత్తులకు, చర్మం, ఎముకలకు కూడా వ్యాపిస్తుందని, ఊపిరితిత్తులకు వచ్చే వ్యాధి అత్యంత ప్రమాదకరమని తెలిపారు. వ్యాధి నిరోధక శక్తి లోపిస్తే క్షయవ్యాధి వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందని ప్రజలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి వ్యాధి నిరోధక శక్తిని పెంచుకోవాలని చెప్పారు. అనంతరం క్షయవ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డా.రెహమాన్, చింతలప్రసన్న, ఆలీఖాన్, మల్లిక పాల్గొన్నారు.

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

కలెక్టరేట్‌లోని విభాగాలను పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: సాధారణ ఎన్నికల నిర్వహణకు సంబంధించి కలక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఎలక్షన్ కో ఆర్డినేషన్ సెక్షన్, లీగల్ సెల్, మీడియా సర్టిఫికేట్ అండ్ మానిటరింగ్ కమిటీ విభాగాన్ని, సువిధ పోర్టల్ విభా గం, డీఆర్సీ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఎన్నికల కంట్రోల్ రూమ్ లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి పరిశీలించి ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో మాట్లాడి తగు సూచనలు అందజేసారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు ఎన్నికల విధులు నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల అధికారికి ప్రతి రోజు సమర్పించాల్సిన నివేదికలను నిర్ణీత సమయంలోపు పంపించాలని, క్రోడీకరించి సంపూర్తి నివేదికను సమర్పించడం జరుగుతుందని తెలిపారు కార్యక్రమంలో డీఆర్ఓ పెద్ది రోజా, డిప్యూటీ కలెక్టర్(ట్రైనీ) స్వాతి, కమిటీల నోడల్ అధికారులు పాల్గొన్నారు.

విధులు కేటాయించబడిన అధికారులు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎన్నికల విధులు కేటాయించబడిన అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్, గుంటూరు తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కీర్తి చేకూరి స్పష్టం చేశారు. శనివారం తూర్పు నియోజకవర్గానికి సంబంధించి ఆన్ లైన్ ద్వారా ఎన్నికలకు సంబంధించి అందిన ఫిర్యాదులపై నిర్దేశిత సమయంలోపు స్పందించడంలో జాప్యంపై ఫ్లైయింగ్ స్క్వాడ్ టీం కు షోకాజ్ నోటీసులను జారీ చేశారు. కేటాయించిన ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యంపై బృందంలోని పి.ఉమాదేవి, ఎం.ప్రమీల, కె.మహేష్, ఎస్.శ్రీనివాసరావు, వి.ఇందిరలకు 24 గంటల్లో వివరణ కోరుతూ షోకాజ్ నోటీసులు జారీ చేయడం జరిగిందని తెలిపారు.

ఒకే రోజు రెండు సార్లు లోకేష్ కాన్వాయ్ చెక్ చేసిన పోలీసులు

విశాలాంధ్ర-తాడేపల్లి : ఒకే రోజు రెండు సార్లు లోకేష్ కాన్వాయ్‌ని పోలీసులు చెక్ చేశారు. మూడు రోజుల్లో నాలుగుసార్లు లోకేష్ కాన్వాయ్‌ని ఆపి పోలీ సులు చెక్ చేశారు. ఉండవల్లి కరకట్ట వద్ద టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కాన్వాయ్‌ని ఆపి పోలీసులు తనిఖీ చేశారు. కోడ్ అమలులో భాగంగా తనిఖీ చేస్తున్నామని పోలీసులు లోకేష్‌కి చెప్పారు. తనిఖీలకు నారా లోకేష్ సహకరించారు. వైసీపీ నేతల కార్లు ఎందుకు ఆపి చెక్ చేయడం లేదని పోలీసులను లోకేష్ అడిగారు. ఒక్క టీడీపీ నేతల వాహనాలు మాత్రమే ఆపాలని ఆదేశాలు ఏమైనా ఉన్నాయా అని లోకేష్ ప్రశ్నించారు. కాన్వాయ్‌లో ఉన్న కార్లన్నింటినీ పోలీసులు తనిఖీ చేశారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించకుండా లోకేష్ ప్రచారం సాగుతోందని పోలీసులు నిర్ధారణ చేశారు. కోడ్ వచ్చిన తరువాత ఇప్పటికి నాలుగు సార్లు లోకేష్ కాన్వాయ్‌ని పోలీసులు చెక్ చేశారు.

శివలింగానికి 'పంచ సూక్త' సహిత రుద్రాభిషేకం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: లోక కల్యాణార్థమై పవిత్రమైన నదీ జలాలతో, పూజ ద్రవ్యాలతో మృతిక శివలింగమునకు పంచ సూక్త సహిత రుద్రాభిషేకమును స్థానిక పోతురాజు సహిత పాలేరమ్మ తల్లి దేవస్థానం కొబాలపేట 7వ లైను నందు శ్రీ విశ్వకర్మ పీఠం పీఠాధిపతులు యోగి మహేశ్వరానంద అధ్వర్యంలో స్థానిక కార్పొరేటర్ల సహాకారంతో మణి బ్రహ్మాచార్యుల వేద మిత్ర బృందమున, దేవస్థాన కమిటి సభ్యులు శివ అధ్వర్యమున నిర్వహించారు. ఈ అభిషేక మహోత్సవమునకు మంత్రి విడుదల రజని, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించినట్టు పీఠాధిపతులు మహేశ్వరానంద ఆదివారం తెలిపారు.

'లఘు ఉద్యోగ భారతి' రాష్ట్ర స్థాయి సభ్యుల సమావేశం

విశాలాంధ్ర-గుంటూరు : గుంటూరు అరండల్‌పేటలోని 'యోగి భవన్'లో లఘు ఉద్యోగ భారతి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభాగం సభ్యుల సమావేశం రాష్ట్ర జనరల్ సెక్రటరీ తులసి యోగీష్ ఆధ్వర్యంలో జరిగింది. తొలుత భరతమాత, విశ్వకర్మ చిత్రపటాలకు పూజ నిర్వహించి, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంబించారు. ముఖ్యఅతిథిగా లఘు ఉద్యోగ భారతి నేషనల్ సంఘటన్ మంత్రి ప్రకాష్ చంద్ర, ప్రత్యేక అతిథిగా లఘు ఉద్యోగ భారతి నేషనల్ వైస్ ప్రెసి డెంట్, నేషనల్ ఈఎస్ఐ బోర్డు మెంబెర్ హరిహరన్ రామమూర్తి, గౌరవ అతిథులుగా నేషనల్ వర్కింగ్ కమిటీ మెంబెర్స్ అనంత్ గోటేటి, అన్నే కృష్ణ బాలాజీ, స్టేట్ ప్రెసిడెంట్ ఎం.వెంకటేశ్వరరావు, తులసి గ్రూప్ చైర్మన్ తులసి రామచంద్ర ప్రభు విచ్చేశారు. రాష్ట్ర జనరల్ సెక్రటరీ తులసి యోగీష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి జిల్లా ఎన్నో సహజ, మానవ వనరులు కలిగి, మ్యానుఫ్యాక్చరింగ్, సర్వీస్, ఎక్స్పోర్ట్ లాంటి రంగాలకు అనుకూలంగా ఉందని అన్నారు. రాబోయే 25 సంవత్సరాల్లో భారత్ అన్ని రంగాల్లో స్వయం సమృద్ధి చెంది విశ్వగురుగా ప్రపంచానికి తన సేవలను అందించడానికి సిద్ధంగా ఉందని అన్నారు. రాబోయే 5 సంవత్సరాల్లో భారతదేశం మూడవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగాలంటే దేశంలోని అన్ని రాష్ట్రాలు అభివృద్ధి చెందాలని ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధి చెంది దేశ అమృత కాల సంకల్పంలో భాగస్వామి అవ్వాలన్నారు. ప్రకాష్ చంద్ర మాట్లాడుతూ భారతీయ సంస్కృతీ సంప్రదాయాలు ఎంతో విశిష్టమైన వని, కష్టపడే మనస్తత్వం ప్రతి భారతీయుడి నరనరాల్లో ఉందన్నారు. హరిహరన్ రామ్మూర్తి మాట్లాడుతూ బ్యాంక్ రుణాలు తీసుకున్నప్పుడు ప్రభుత్వం ప్రకటించే సబ్సిడీ, ఇన్సెంటివ్స్ ఎలా పొందాలి, వాయిదాలు చెల్లింపుల విషయంలో లోటుపాట్లను గురించి వివరించారు. ఏపీ షూ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియే షన్ ప్రెసిడెంట్ చుక్కపల్లి అరుణ్ కుమార్ పాదరక్షల ఉత్పత్తిదారులు ఎదుర్కొం టున్న సమస్యలపై ఒక వినతిపత్రాన్ని ప్రకాష్ చంద్రకు అందజేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుంచి చిన్నతరహా, కుటీర పరిశ్రమలకు సంబంధించిన లఘు ఉద్యోగ భారతి సభ్యులు హాజరయ్యారు. సభకు అనంత్ గోటేటి అధ్యక్షత వహించారు.

క్షయ వ్యాధిని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ అవగాహన ఉండాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : క్షయ వ్యాధిని 2025 చివర నాటికి పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని గుంటూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.విజయలక్ష్మి కోరారు. క్షయ వ్యాధి నివారించ దగినదేనని, ఈ వ్యాధి నిర్ధారణకు ఇప్పుడు సీబీ నాట్, ట్రూ నాట్ వంటి పద్ధతులు వచ్చినట్లు తెలిపారు. రెండు గంటల వ్యవధిలోనే వ్యాధి నిర్ధారణ చేసే విధంగా నిర్ధారణ పరీక్షలు అందుబాటులో వచ్చాయన్నారు. ప్రపంచ క్షయ దినోత్సవం సందర్భంగా ప్రజలకు క్షయవ్యాధి పట్ల అవగాహన కల్పించుటకు డీఎంహెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి జెండా ఊపి ర్యాలీ ప్రారంబించారు. డీఎంహెచ్ఓ కార్యాలయం నుంచి జీజీహెచ్ వరకు ర్యాలీ కొనసాగింది. డీఎంహెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ క్షయవ్యాధికి ప్రస్తుతం అన్ని రకాల మందులు ప్రభుత్వ వైద్యశాలలలో ఉచితంగా ఇస్తున్నట్లు తెలిపారు. గుంటూరు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవ ర్యాలీ, సమావేశం నిర్వహించటం జరిగిందన్నారు.సమావేశానికి జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్, గుంటూరు పట్టణంలోని ప్రముఖ శ్వాసకోశ వ్యాధుల వైద్య నిపుణులు డాక్టర్ బాబూరావు, ఎన్సీడీసీడీ జిల్లా నోడల్ అధికారి డాక్టర్ అమర్తలూరి శ్రావణబాబు పాల్గొని క్షయ వ్యాధి గురించి తెలియజేశారు. ఈ ర్యాలీలో జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, క్షయ నివారణ అధికారి డాక్టర్ దాసరి శ్రీనివాసులు, ఎన్సీడీ-సీడీ జిల్లా నోడల్ ఆఫీసర్ డాక్టర్ అమర్తలూరి శ్రావణ బాబు, డిస్ట్రిక్ట్ న్యూక్లియస్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లక్ష్మణ్ నాయక్, డాక్టర్ జె. త్రివేణి, డాక్టర్ మస్తాన్, శ్రీధర్, నాగమణి సంధ్యారాణి, బేబీ స్వరూప పాల్గొన్నారు.

UNITY Small Finance Bank యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్
కార్పొరేట్ ఆఫీస్: సెంట్రమ్ హౌస్, విద్యానగరి మార్గ్, కలీనా, శాంటాక్రూజ్ (ఇ), ముంబై-400 098

లాంఛనప్రాయ స్వాధీనత ప్రకటన
(స్థిర ఆస్తుల కొరకు) రూల్ 8(1) చూడుము

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ చట్టం, 2002 మరియు సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు- 2002 యొక్క నిబంధన 3 తో చదివే సెక్షన్ 13(12) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు, ఈ కింద ప్రస్తావించిన రుణగ్రహీత(లు) / సహ-రుణగ్రహీతలు/హామీదారులకు కింద పేర్కొన్న తేదీలో డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. సదరు నోటీసు అందుకున్న తేదీ నుంచి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పిలుపునివ్వడమైనది.
ఈ కింది రుణగ్రహీత(లు) / సహ-రుణగ్రహీతలు/హామీదారులకు బాకీ మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 8తో చదివే పేర్కొన్న చట్టం లోని సెక్షన్ 13 (4) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి, కింద వివరించిన అస్తులను దిగువ సంతకందారు ఈ కింద పేర్కొన్న తేదీన స్వాధీన పర్చుకోవడమైనదని రుణగ్రహీత(లు) / సహ-రుణగ్రహీతలు/హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.
ఈ అస్తితో ఎటువంటి లావాదేవీలు నెరపరాదని మరియు ఆస్తితో ఎటువంటి లావాదేవీలైనా ఈ కింద వివరించిన బకాయి మొత్తం మరియు దానిపై వడ్డీకి గాను **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** చార్జికి లోబడి ఉండునని ఇందుమూలంగా ప్రత్యేకించి రుణగ్రహీత(లు) / సహ-రుణగ్రహీతలు/హామీదారులను మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమైనది.
హామీగా పెట్టిన అస్తులను విడిపించుకోడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్-13, ఉప సెక్షన్ 8 యొక్క నిబంధనల్ని గమనించవలసిందిగా రుణగ్రహీత'లు/సహ-రుణగ్రహీత'లు/హామీదారులను కోరడమైనది.

రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/ హామీదారుల పేరు/రుణఖాతా సంఖ్య	హామీగా పెట్టిన/తనఖా పెట్టబడిన ఆస్తి(లు) వివరాలు	డిమాండ్ నోటీసు తేదీ మరియు బకాయి మొత్తం
1. గోవెల్ బ్యాటరీస్ అండ్ ఆయిల్స్ 2. ప్రత్తిపాటి సంతోష్ కుమార్ 3. పత్తిపాటి పద్మ లోన్ ఎకౌంట్ సంఖ్య:- USFBVJWLOAN000005009652 స్వాధీనత తేదీ: 21/03/2024	గుంటూరు జిల్లా, పెదకాకాని సబ్ జిల్లా, పెదకాకాని మండలం, వెనిగండ్ల గ్రామపంచాయతీ, వెనిగండ్ల గ్రామం, డి.నం.59/బిలో ఎసి 5-89 సెంట్ల మొత్తం విస్తీర్ణం నుంచి డోర్ నం.1-52 మరియు అసెస్‌మెంట్ నం.52 ఆధారంగా గల ఆర్‌సిసి భవనంతో 166-5 చదరపు గజాల విస్తీర్ణం గల స్థిర ఆస్తి మొత్తంగా. **హద్దులు (తనఖా డాక్యుమెంట్ ప్రకారం):** ఉత్తరం: మున్నంగి వెంకటరెడ్డికి చెందిన స్థలం-41'9", దక్షిణం: మర్రిరెడ్డి సాయికృష్ణారెడ్డికి చెందిన స్థలం-44'6" తూర్పు: మున్నంగి దుర్గారెడ్డికి చెందిన స్థలం -31" పడమర: కొంత విస్తీర్ణం అన్నపరెడ్డి శివారెడ్డికి చెందిన స్థలం, 6అడుగుల వెడల్పు గల్లీ బజార్-38'6".	డిమాండ్ నోటీసు తేదీ: 03.01.2024 బకాయి మొత్తం: 31,84,939.55/- (ముప్పైఒక్క లక్షల ఎనభైనాలుగు వేల తొమ్మిది వందల ముప్పైతొమ్మిది రూపాయల యాభైఐదు పైసలు మాత్రమే)

తేదీ:25/03/2024
ప్రదేశము: గుంటూరు
సం/- (అధీకత అధికారి)
యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

UNITY Small Finance Bank యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్
కార్పొరేట్ ఆఫీస్: సెంట్రమ్ హౌస్, విద్యానగరి మార్గ్, కలీనా, శాంటాక్రూజ్ (ఇ), ముంబై-400 098

లాంఛనప్రాయ స్వాధీనత ప్రకటన
(స్థిర ఆస్తుల కొరకు) రూల్ 8(1) చూడుము

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ చట్టం, 2002 మరియు సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు- 2002 యొక్క నిబంధన 3 తో చదివే సెక్షన్ 13(12) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు, ఈ కింద ప్రస్తావించిన రుణగ్రహీత(లు) / సహ-రుణగ్రహీతలు/హామీదారులకు కింద పేర్కొన్న తేదీలో డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. సదరు నోటీసు అందుకున్న తేదీ నుంచి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పిలుపునివ్వడమైనది.
ఈ కింది రుణగ్రహీత(లు) / సహ-రుణగ్రహీతలు/హామీదారులకు బాకీ మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 8తో చదివే పేర్కొన్న చట్టం లోని సెక్షన్ 13 (4) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి, కింద వివరించిన అస్తులను దిగువ సంతకందారు ఈ కింద పేర్కొన్న తేదీన స్వాధీన పర్చుకోవడమైనదని రుణగ్రహీత(లు) / సహ-రుణగ్రహీతలు/హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.
ఈ అస్తితో ఎటువంటి లావాదేవీలు నెరపరాదని మరియు ఆస్తితో ఎటువంటి లావాదేవీలైనా ఈ కింద వివరించిన బకాయి మొత్తం మరియు దానిపై వడ్డీకి గాను **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** చార్జికి లోబడి ఉండునని ఇందుమూలంగా ప్రత్యేకించి రుణగ్రహీత(లు) / సహ-రుణగ్రహీతలు/హామీదారులను మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమైనది. హామీగా పెట్టిన అస్తులను విడిపించుకోడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్-13, ఉప సెక్షన్ 8 యొక్క నిబంధనల్ని గమనించవలసిందిగా రుణగ్రహీత'లు/సహ-రుణగ్రహీత'లు/హామీదారులను కోరడమైనది.

రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/ హామీదారుల పేరు/రుణఖాతా సంఖ్య	హామీగా పెట్టిన/తనఖా పెట్టబడిన ఆస్తి(లు) వివరాలు	డిమాండ్ నోటీసు తేదీ మరియు బకాయి మొత్తం
1.ఎం/ఎస్. సురేష్ చికెన్ స్టాల్ 2. శ్రీ సముద్రాల సురేష్‌కుమార్ 3. శ్రీమతి సముద్రాల జయమ్మ లోన్ ఎకౌంట్ సంఖ్య:- USFBVJWLOAN000005006721 స్వాధీనత తేదీ: 23/03/2024	గుంటూరు జిల్లా, పొన్నూరు సబ్ జిల్లా, పొన్నూరు మండలం, వల్లభరావుపాలెం శివారు పెదపాలెం గ్రామ పంచాయతీ ఏరియా, వల్లభరావుపాలెం గ్రామంలో డోర్ నం.2-174/1 అధారంగా ఏసీసీ షీట్ పైకప్పు ఇల్లు, గడ్డితో కప్పబడిన ఇంటితో మొత్తం 2710.4 చదరపు గజాల స్థలంలో డి.నం.255/3, ఎసి.0.18 సెంట్ల విస్తీర్ణం, డి.నం. 255/4, ఎసి 0.09 సెంట్ల విస్తీర్ణం, డి.నం. 255/5, ఎసి0.17 సెంట్ల విస్తీర్ణం, డి.నం. 255/6, ఎసి0.12 సెంట్ల విస్తీర్ణపు స్థలం,, యొక్క స్థిర ఆస్తి మొత్తంగా. **హద్దులు (తనఖా డాక్యుమెంట్ ప్రకారం):** తూర్పు: పొట్లూరి పందుకు చెందిన భూమి, దక్షిణం: యారిచర్ల హెలాహోనుకు చెందిన భూమి, పడమర: మాటాను భాగ్యమ్మ మరియు ఇతరులకు చెందిన భూమి, ఉత్తరం: ఇతరుల ఇంటి స్థలాలకు అనుకుని ఉన్న సొంత దారి.	డిమాండ్ నోటీసు తేదీ: 03.01.2024 బకాయి మొత్తం: 26,75,390.38/- (ఇరవైఆరు లక్షల డెబ్బైఐదు వేల మూడు వందల తొంభైరూపాయల ముప్పై ఎనిమిది పైసలు మాత్రమే)

తేదీ:25/03/2024
ప్రదేశము: గుంటూరు
సం/- (అధీకత అధికారి)
యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

కంచేటి సాయి అక్రమ అరెస్టును ఖండించిన భాష్యం ప్రవీణ్

విశాలాంధ్ర-పెదకూరపాడు : పెదకూరపాడు నియోజ వర్గ తెలుగుదేశం పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి భాష్యం ప్రవీణ్ మీడియా సమావేశంలో ఆదివారం మాట్లాడుతూ.. సమావేశంలో రౌడీ రాజ్యం నడుస్తోంది. టీడిపి నేతలను బెదిరిస్తున్నారు. పార్టీ మారాలంటూ ఒత్తిడి చేస్తున్నారు. ధరణికోటలో వైసిపి కార్యాలయాన్ని తగుల బెట్టిన కేసులో కంచేటి సాయి, దండ నాగేంద్ర, జానీలను అక్రమ కేసులు పెట్టి, ఈరోజు కంచేటి సాయిబాబు ను ముంబైలో అరెస్టు చేసి, సహారా పోలీస్ స్టేషన్ కి తరలించారు తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారు అని. ఎమ్మెల్యే నంబూరి శంకరావు అతని కుటుంబ సభ్యుల నుండి సాయి ప్రాణ హాని ఉంది. సాయి ఇంటిపైకి ఎమ్మెల్యే తనయుడు నంబూరి కల్యాణ్ రౌడిలను వెంట బడి దాడికి వెళ్ళారు. గతంలో సాయి ఎమ్మెల్యే అనుచరుడే. పార్టీ మారినందుకు అతన్ని ఇబ్బంది పెడుతున్నార ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్య నంబూరి శంకర్రావు కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని తగిన మూలం తప్పదని రేపు జరగబోయే ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెబుతారని ప్రవీణ్ అన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన వైసీపీ నేతలు

విశాలాంధ్ర - వినుకొండ : స్థానిక వినుకొండ నియోజకవర్గం వినకొండ పట్టణ అధ్యక్షులు షేక్ నాగూర్ భాష అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీలో 100 కుటుంబాలు నాగులపాటి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యారు. ఈ సందర్భంగా అట్లూరి విజయ్ కుమార్ మాట్లాడుతూ స్థానిక వినుకొండ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు షేక్ నాగూర్ భాష అధ్యక్షతన 100 కుటుంబాలు వైసీపీ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. పార్టీ విధి విధానాలు వినకొండ పట్టణమే కాదు ఐదు మండలాల్లో ప్రజల పక్షాన ప్రజా గొంతుకగా ప్రజల్లో తిరిగి నిత్యం ప్రజల కోసం పని చేస్తున్న కాంగ్రెస్ పార్టీ గెలిపే లక్ష్యంగా మన నాయకులు దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజన్న బిడ్డ వైయస్ షర్మిల రెడ్డి నాయకత్వంలో విను కొండ పట్టణమే కాదు నియోజకవర్గ జిల్లా రాష్ట్రవ్యాప్తంగా అలుపెరగని పోరా టం చేస్తున్న మా నాయకురాలు ప్రజల పక్షాన కొట్లాడే ఒక గొంతిక గా ఉవ్వె త్తున అధికార ప్రతిపక్ష పార్టీలపై ఒంటెత్తి నిలదీసి ప్రశ్నించిన నాయకురాలు మా వైయస్ షర్మిలా రెడ్డిని ఆమె నాయకత్వంలో వినకొండ చుట్టుపక్కల గ్రామాల పర్యటన చేసి సమస్యను ఎత్తిచూయించి షర్మిలమ్మ నాయకత్వాన్ని బలపరుస్తూ ప్రజల పక్షాన మేమంతా కొట్లాడుతున్న సమయంలో ముఖ్యమైన సమస్య వరికిపాడిసెల ప్రాజెక్టు విషయంలో అనేకమైన ప్రభుత్వాలు అధికారం లోకి వచ్చి అబద్ధపు వాగ్దానాలు చెప్పి ఆ ప్రాజెక్టుని కానివ్వకుండా టీడీపీ, వైసీపీ ప్రభుత్వాలు కాలయాపన చేస్తూ ఉంటే ఆరాటి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆ ప్రాజెక్టు విషయమై పేద ప్రజలకు న్యాయం చేయాలని కొట్లాడిన మహానేత వైయస్ రాజశేఖర్‌రెడ్డి అదే స్ఫూర్తితో ఆయన అడుగు జాడల్లో రాజశేఖర్ రెడ్డిఆసియా లక్ష్యం కోసమే షర్మిలారెడ్డి వరికిపూడి ప్రాజె క్టును పూర్తి చేయాలని వినుకొండ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌గా అధికార పార్టీపై గలమెత్తిన నాయకుడు మేమేనని కాంగ్రెస్ పార్టీ అని తెలియజేస్తున్నాను అన్నారు. అలా ఉద్యమం చేసే సమయంలో అనేకమైన కేసులు పెట్టిన భయభ్రాంతులకు గురిచేసిన కేసులుకి లెక్క చేయకుండా ప్రజాక్షేత్రంలో ప్రజలే దేవుళ్ళుగా ప్రజల సమస్య కోసం ఎలాంటి కేసులైన భరిస్తామని కేసులకు భయపడే ప్రసక్తి అట్లూరి విజయ్ కుమార్ చరిత్రలో లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో ఐదు మండలాల మండల అధ్య క్షులు ఎస్సీ సెల్ అధ్యక్షులు మైనారిటీ నాయకులు నాగులు పాటి శ్రీనివాస్ చౌదరి మైనారిటీ నాయకులు షేక్ బాజీ షేక్ కాలేశా సుధాకర్ రెడ్డి అజయ్ ప్రకాష్ షేక్ సుభాని మరియు వారి బృందం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సేంద్రీయ వ్యవసాయం సాగుపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర-రొంపిచర్ల : మండలంలోని నల్లగార్లపాడు గ్రామంలో ఆదివారం బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు రైతులకు సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన కలిగించారు. గ్రామీణ అవగాహన కృషి అనుభవ కార్యక్రమంలో రైతులకు సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన కలిగించినట్లు బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు తెలిపారు. రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలు, వాటిలో సంభవించే చీడపీడలు, ప్రస్తుతం ప్రభుత్వం రైతులకు అందజేస్తున్న పంటల కనీస మద్దతు ధర, సౌకర్యాలు తదితర వివరాలను వృత్తాకారం, రేఖాపటం, మొబిలిటీ మ్యాప్, సమస్యల చెట్టు, పంటల క్యాలెండర్, గ్రామపటం, మ్యాట్రిక్స్ ర్యాంకింగ్, జనాభా పిరమిడ్ రూపాలలో చిత్రించి రైతులకు వివరించారు. రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఘనంగా మట్టలాది వార ర్యాలీ

విశాలాంధ్ర - వినుకొండ : స్థానిక ఇమ్మానుయేల్ తెలుగు బాప్టిస్ట్ చర్చి వారి ఆధ్వర్యంలో ఆదివారం సండే స్కూల్ పిల్లలచే సంఘ కాపారి రెవ.పత్రా ఫిలిప్ , సంఘ అధ్యక్షులు సురభి జోసెఫ్ కుమార్, సంఘ సెక్రటరీ బేతం గాబ్రియల్ మోజస్ మరియు సంఘ సభ్యుల ఆధ్వర్యంలో యూత్ సభ్యులు అందరు కలిసి పట్టణంలోని వీధులలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. 2024 సం॥ ల క్రితం యేసుప్రభువు వారు యెరూషలేము లోనికి రాజుగా జయ ప్రవేశము చేసిన సంధర్భాన్ని పురస్కరించుకుని, ర్యాలీ చేపట్టారు. పిల్లలందరూ దావీదు తనయ హోసన్న అని కీర్తనలు పాడుతూ, హల్లేలూయ అంటూ జయ ధ్వనులు చేసారు. ర్యాలీ అనంతరము పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు. ఆ తరువాతి సంఘులు నందు మట్టలాది వారపు ఆరాధన జయకరంగా జరిగినది. కార్యక్రమంలో బొల్లా బ్రహ్మనాయుడు పాల్గొని పాస్టర్ రెవ. ఫిలిప్ ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘ ట్రెజరర్ నేలపట్ల, శ్యామ్ ప్రసాద్, సండే స్కూల్ సూపర్‌ండెంట్ గొల్లపల్లి మేరి రత్నం, సండే స్కూల్ టీచర్ ఉషా కిరణ్, జాయింట్ సెక్రటరి పందుల, ఫిలిప్, సంఘ వైస్ ప్రెసిడెంట్ సుందర రాజు, కమిటీ సభ్యులు గుంజరి, ఆదాము, స్వైహామ్, నవీన్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజలు శాంతి సహనాన్ని కలిగి ఉండాలి

విశాలాంధ్ర-అమరావతి : ప్రజలు శాంతి సహనాన్ని కలిగి ఉండాలని, దానగుణం అలవాటు చేసుకోవాలని, సోదర భావంతో కలిసిమెలిసి ఉండాలని అల్లా చెప్పిన మార్గాన్ని అనుసరించాలని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. శనివారం రాత్రి అమరావతి మండలంలోని దిదుగు గ్రామంలో రంజాన్ మాసం సందర్భంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. పేదవారి పట్ల దయతో ఉండాలని, అబద్ధం ఆడకూడదని, మోసం చేయకూడదని చెప్పిన అల్లా బాటలో మనమంతా పయనించాలని, ముస్లిం సోదరులు అందరూ ఐకమత్యంగా ఉండాలని ఎమ్మెల్యే శంకరరావు అన్నారు. పెద్దసంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

సుబ్బారావు కుటుంబం ఆత్మహత్యకు కారకులను కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర-పెదకూరపాడు : అక్రమాలకు, అవినీతికి పాల్పడి పద్మశాలి సుబ్బారావు కుటుంబ సభ్యుల ఆత్మహత్యకు కారణమైన రెవిన్యూ అధికారులపై కేసు నమోదు చేసి వెంటనే సస్పెండ్ చేసి కఠినంగా శిక్షించాలని జాతీయ చేనేత ఐక్య వేదిక సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షుడు చిల్లపల్లి సత్యం డిమాండ్ చేశారు. పెదకూరపాడులో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ జిల్లా ఒంటిమిట్ట మండల కొత్త మాధవరంలో పద్మశాలి కుటుంబంలో ముగ్గురు ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని అన్నారు. రాష్ట్రంలో ఇలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రభుత్వం అధికారులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో అనుముల వెంకట్రావు, చేనేత సంఘం గ్రామ కమిటీ అధ్యక్షుడు బండారు వెంకటేశ్వర్లు, పద్మశాలి సంఘం నాయకులు అనుముల రామారావు, పాల్గొన్నారు.

నిదానంపాడుకు పోటెత్తిన జనసంద్రం

విశాలాంధ్ర-దుర్గి : మండల పరిధిలోని నిదానంపాడులో వేంచేసియున్న శ్రీనిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి తిరునాళ్ళ(జాతర)కు భక్తులు పోటెత్తారు. ఆదివారం దూరసుదూర ప్రాంతాల నుంచి భక్తులు కుటుంబ సమేతంగా తరలివచ్చారు. భక్తులు ప్రశాంతంగా వెళ్ళి అమ్మవారి దర్శనం చేసుకునేందుకు దేవస్థానం వారు ఎండవేడిమి తగలకుండా క్యూలైన్ల పై షామియానాలు ఏర్పాటు చేయగా భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. మహిళా భక్తులు పొంగళ్ళు పొంగించి నైవేద్య నివేదన చేశారు. భక్తుల సౌకర్యం మాచర్ల, పిడుగురాళ్ల, విను కొండ నుంచి ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేశారు. దుర్గి, అడిగొప్పల వాసవీ యూత్ భక్తులకు అల్పాహారం, మజ్జిగ పంపిణీ చేశారు. దుర్గి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, నర్సరావుపేట శ్రీదత్త హాస్పిటల్ వారు శిబిరాలు వేర్వేరుగా ఏర్పాటు చేసి బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహిం చారు. నలతగా ఉన్న భక్తులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థానం వారు ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని తిరునాళ్ళ ప్రత్యేకాధికారి సత్యనారాయణ రెడ్డి ప్రారంభించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ చండీహోమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. దేవస్థానం అధికారులు ఆయనను శేషవస్త్రంతో సన్మానించారు. పుట్టింటి వారు కుంకుమ బండితో వచ్చి అమ్మవారికి పసుపు, కుంకుమ సమర్పించారు. భజనా కార్యక్రమాలు, పౌరాణిక నాటకాలు ప్రదర్శించారు. భక్తుల సదుపాయాలను ప్రత్యేకాధికారి, ఆలయ అధికారి సైదమ్మబాయితో కలిసి ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు. దేవస్థానం ప్రాంగణం, పరిసరాలు భక్తులతో కిక్కిరిసిపోయింది. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ఎస్సై కోటయ్య బందోబస్తును ఏర్పాటు చేశారు.

ప్రత్యేక ప్రార్థనా మందిరంలో ఎమ్మెల్యే బొల్లా

విశాలాంధ్ర - వినుకొండ : స్థానిక నరసరావుపేట రోడ్డులో గల తెలుగు బాప్టిస్టు చర్చి నందు నేడు మట్టల ఆదివారం సందర్భంగా నిర్వహిస్తున్న ప్రత్యేక ప్రార్థనా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ క్రైస్తవ సోదర సోదరీమనులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. దయామయుడైన ఏసుక్రీస్తు వారి చల్లని దీవెనలు మనందరి పై ఎల్లప్పుడూ ఉండాలని, వినుకొండ ప్రాంత అభివృద్ధి చెందుతుండాలని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆ ప్రభువును ఆరాధిస్తున్నామని తెలిపారు. వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడుతో పాటుగా నియోజకవర్గ స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీకి భారీ ఝలక్

విశాలాంధ్ర-సత్తెనపల్లి : సత్తెనపల్లి నియోజక వర్గ పరిధిలో వైఎస్సార్ పార్టీకి భారీ నష్టం ఎదురైంది. రాజుపాలెం, సత్తెనపల్లి, ముప్పాళ్ళ మండలాల నుంచి వైసీపీ సీనియర్ నాయ కులు, రాష్ట్ర, జిల్లా స్థాయి పదవులలో ఉన్న వారు మూకుమ్మడిగా ఆదివారం వైసీపీ పార్టీకి ప్రాథమిక సభ్యత్వానికి, ప్రజా పదవులకు రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ప్రైవేటు కళ్యాణ మండపంలో ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ సమక్షంలో వారు దేశం పార్టీ కండువా కప్పుకున్నారు. వీరి రాకతో ఒక్కసారిగా నియోజకవర్గ రూపు రేఖలు మారి పోయాయి. రాజుపాలెం మండలం నుంచి మాజీ జడ్పీటీసీ మర్రి వెంకటరామి రెడ్డి నాయకత్వంలో సత్తెనపల్లి మండలం నాయకులు మదమంచి రాంబబు నాయకత్వంలో, ముప్పాళ్ళ మండలం కుచెలరావు నాయకత్వంలో పట్టణంలో ఎస్సీ నాయకులు గారపాటి ప్రభాకర్ నాయకత్వంలో భారీగా కార్యకర్తలు నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. సత్తెనపల్లి కార్తికేయ రెసిడెన్సీలో వైసీపీ పార్టీకి చెందిన రాజుపాలెం ఎక్స్ జెడ్పీటీసీ మర్రి వెంకటరామిరెడ్డి, సీనియర్ లాయర్ మర్రి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో భారీగా కార్యకర్తల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. మాజీమంత్రి, సత్తెనపల్లి నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ, నరసరావు పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి లావు శ్రీకృష్ణ దేవరాయలు పాల్గొన్నారు. ప్రముఖ నాయకులు ఇటీవల అధికార పార్టీకి రాజీనామా చేసిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు మాట్లడుతూ రాబోయే ఎన్నికల్లో తాము అందరం మీ యొక్క గెలుపు కోసం పని చేస్తాం అని, తమ పూర్తి మద్దతు ఇచ్చి కన్నా భారీ గెలుపుకు కృషి చేస్తామని తెలిపారు. కన్నాని కలిసిన వారిలో ప్రముఖులు రాజుపాలెం మాజీ జడ్పీటీసీ మర్రి వెంకట రామిరెడ్డి, వైసీపీ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ మదమంచి రాంబాబు, మాజీ పట్టణ అధ్యక్షుడు గార్లపాటి ప్రభాకర్, మరెడ్డి పార్దానందరెడ్డి, మర్రి వెంకట సుబ్బారెడ్డి ఉన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న రాష్ట్ర, జిల్లా నియోజకవర్గ. మండల. నాయకులు జనసేన బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలందరి ఆరోగ్య శ్రేయస్సే వైద్యుల ధ్యేయం

విశాలాంధ్ర-దుర్గి : ప్రజలందరి ఆరోగ్య శ్రేయస్సే వైద్యుల ధ్యేయమని మాచర్ల శ్రీ కృష్ణ జనరల్ హాస్పిటల్ వైద్యులు గుర్రం రాజశేఖరరెడ్డి అన్నారు. దుర్గిలోని షాదిఖానలో మాచర్ల శ్రీ కృష్ణ జనరల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆర్ఎంపీ, పీఎంపీలకు సీజనల్ వ్యాధులు పట్ల ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఇప్పుడు సకాలంలో ప్రజలకు వైద్య సేవలు అందుతున్నాయన్నారు. సంవత్సరం క్రితం అయితే రాత్రి పూట గుండె నోప్పి అన్న, ఆయాసం అయినా చేయి పట్టుకుని చూడరని, చనిపోతడా లేదా అని కూడా చూడకుండా ముందైతే వైద్యం చేస్తారని, మీరు వైద్యం చేయగలిగారంటే మా మీద ఉన్న నమ్మకమే అని రోగులకు మీరు ఇచ్చే ధైర్యంతోనే వైద్యం చేయగలుగుతున్నామన్నారు. ఆర్ఎంపీ, పీఎంపీలకు సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం దుర్గి మండల ఆర్ఎంపీ, పీఎంపీల అసోసియేషన్ నూతన కార్యవర్గ సమావేశం జరిగింది. ప్రెసిడెంట్‌గా ఎం.వెంకయ్య, సెక్రటరీగా షేక్ నాగూరుబాష ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో మాచర్ల డివిజన్ వ్యవస్థాపకులు కె.శ్రీనివాసరాజు, డివిజన్ ఉపాధ్యక్షుడు ఎం.సిద్దేశ్వరచార్యులు, 60 మంది ఆర్ఎంపీ, పీఎంపీలు పాల్గొన్నారు.

చేనేత కుటుంబం బలవన్మరణానికి సీఎందే బాధ్యత

విశాలాంధ్ర-మంగళగిరి : వైసీపీ నాయకుల భూ దాహానికి ఓ చేనేత కుటుంబం బలైపోయిందని మంగళగిరి చేనేత నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. మూకుమ్మడిగా చేనేత కుటుంబం ఆత్మహత్య చేసుకోవడంపై ఆదివారం టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో నియోజకవర్గ చేనేత నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. పాల సుబ్బారావు భూమిని ఆన్‌లైన్‌లో మార్చిన వైసీపీ నాయ కులు, రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు, దామర్లరాజు, కారంపూడి అంకమ్మరావులు, జగ్గారపు రాము మాట్లాడుతూ చేనేత కుటుంబ బలవన్మరణానికి జగన్‌రెడ్డిదే బాధ్యత అని అన్నారు. భూ కబ్జాదారులకు వరంగా ఈ చట్టం మారుతుందని తెలిపారు. కడప జిల్లా, ఒంటిమిట్ట మండలం, కొత్త మాధవ రంలో బీసీ చేనేత కుటుంబానికి చెందిన పాల సుబ్బారావుకు చెందిన మూడెకరాల భూమి వైసీపీ పార్టీకి చెందిన నాయకులు లాక్కోవడంతో మొత్తం కుటుంబం ఆత్మహత్యకు పాల్పడ్డారని, ప్రజల ఆస్తులు ఏవిధంగా అన్యాక్రాంతం అవుతున్నాయో చెప్పడానికి ఇదొక క్లాసిక్ ఉదాహరణ అని వివరించారు. రూ.3 కోట్లకు పైగా విలువ చేసే భూమిని తహశీల్దార్‌ను ప్రలోభ పెట్టి వైసీపీకి చెందిన కట్టా శ్రావణి పేరు మీదకు మార్చుకోవడంతో మనస్థాపానికి గురైన పాల సుబ్బారావు, ఆయన సతీమణి పద్మావతి, కుమార్తె వినయ ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. పాల సుబ్బారావు మరణవాగ్మూలం చదువుతుంటే హృదయవిధా రకంగా ఉందని వాపోయారు.

పుస్తక పఠనం వలన విషయ పరిజ్ఞానం

విశాలాంధ్ర-పెదనందిపాడు : గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, గ్రంథాలయ పుస్తక పఠనం వలన మానసిక ఉల్లాసం కలుగుతుందని, విషయ పరిజ్ఞానం పెరుగుతుందని విద్యార్థులందరూ పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని, గ్రంథాలయ పుస్తక పఠనం వలన ప్రపంచ జ్ఞానం కలుగుతుందని ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ గేరా మోహనరావు అన్నారు. స్థానిక శాఖ గ్రంథాలయంలో 'చదవడం అంటే మాకిష్టం' కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులలో సమర్థవంతంగా చదివే అలవాటును పెంపొందించడానికి, విద్యార్థుల్లో పఠన అలవాటును పెంపొందించేందుకు పెదనందిపాడు శాఖా గ్రంథాలయంలో ప్రతి ఆదివారం విద్యార్థుల కోసం ప్రత్యేకంగా చదువు అంటే మాకిష్టం అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు. గ్రంథాలయ నిర్వహకురాలు పి.సుభాషిని అధ్యక్షతన ఏర్పాటు చేయబడిన సమావేశంలో మంజుల, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలలో శ్రీకృష్ణ దేవరాయలు, అరవింద బాబు విస్తృత పర్యటన

విశాలాంధ్ర-రొంపిచర్ల : మండలంలో నరసరావు పేట పార్లమెంట్ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణ దేవరాయలు, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఆదివారం విస్తృతంగా పర్యటించారు. మండలంలో అలవాల, కొనకంచి వారిపాలెం, గోగులపాడు గ్రామాలలో వారు పర్యటించారు. ఆయా గ్రామాలలో వారికి టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ఆయా గ్రామాలలో టీడీపీ బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ, సూపర్ 6 పథకాలపై అవగాహన కలిగించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఈ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటములు బలపరచిన టీడీపీ అభ్యర్థులు గెలుపొంది క్లీన్ స్వీప్ చేస్తారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయా గ్రామాలలో వైసీపీకి చెందిన వారు లావు శ్రీ కృష్ణ దేవరాయలు, చదలవాడ అరవిందబాబు సమక్షంలో టీడీపీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ మాజీ ఛైర్మన్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోనుగుంట్ల కోటేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్ష, కార్యదర్శులు పులుకూరి జగ్గయ్య, పల్లెల నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రాబోయే ఎన్నికల్లో వైసీపీ జెండా ఎగరేద్దాం

విశాలాంధ్ర-అమరావతి : రాబోయే ఎన్నికల్లో వైసీపీ జెండా ఎగరేద్దామని నంబూరు వసంత కుమారి అన్నారు. అమరావతి మండలంలోని కర్లపూడి గ్రామంలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సతీమణి వసంత కుమారి ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ నాలుగున్నర సంవత్సరాలలో చేసిన అభివృద్ధి కరపత్ర రూపంలో ప్రతి ఇంటికి అందజేశారు. పేదలకు మంచి చేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌ను ఎదుర్కోలేక టీడీపీ, జనసేన, బీజేపీ అక్రమ పొత్తులు పెట్టుకున్నాయన్నారు. ఎంతమంది కలిసి వచ్చినా జగనన్న సైన్యం ముందు నిలబడలేరన్నారు. ప్రజలను మోసం చేసేందుకు వస్తున్న వారిని ప్రజలే తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్నతోనే బడుగుల వికాసం

విశాలాంధ్ర-సత్తెనపల్లి: స్వాతంత్ర్యానంతరం ఏ రాజకీయ పార్టీ, ఏ ప్రభుత్వము బడుగు, బలహీన వర్గాల రాజకీయ సాధికారితను సాధించలేని స్థాయిలో యువ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బీసీల అభివృద్ధికి పెద్దపీట వేశారని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. ఆదివారం ఆయన నివాసంలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన "బీసీల అభివృద్ధికి జగనే ఎందుకు కావాలి" అనే గోడపత్రిక ఆయన ఆవిష్కరించారు. మంత్రి అంబటి మాట్లాడుతూ బీసీల పార్టీలు చెప్పుకునే టీడీపీ బాసీలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించలేదన్నారు. అనేక సంక్షేమ పథకాలను , కార్పొరేషన్ లను ఏర్పాటు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు.

ఘనంగా మట్టల ఆదివారం వేడుకలు

విశాలాంధ్ర-విజయపూరి సౌత్ : ప్రముఖ పుణ్యక్షేత్రమైన సాగర మాత ఆలయంలో మట్టల ఆదివారం వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే భక్తులు, చిన్నారులు స్నానాలు ఆచరించి, ఈత మట్టలను వివిధ రకాల పూలతో అలంకరించి చర్చిలకు చేరుకున్నారు. స్థానిక సాగరమాత ఆలయంలో భక్తులు ఈతమట్టలను చేతబూని ఆలయం చుట్టూ తిరుగుతూ దేవునికి స్తుతులు, స్తోత్రాలు అర్పించారు. అనంతరం తేరు ప్రదక్షిణ చేశారు. ఆలయ విచారణ గురువులు పామిశెట్టి జోసెఫ్, బాలసాగర్ మట్టల ఆదివారం ఏసుక్రీస్తు మరణం ప్రాముఖ్యతను గురించి..తిరిగి మూడవ రోజు దేవాది దేవుడు పునరుద్దానుడగుటను గురించి భక్తులకు బోధించారు. అనంతరం భక్తులు తమ మొక్కుబడులను తీర్చుకున్నారు. అలానే స్థానిక లూథరన్ చర్చి నుంచి చిన్నారులు ఈత మట్టలను చేబూని గ్రామంలోని పురవీధులల్లో ఏసుక్రీస్తు నామమును జపిస్తూ భక్తి గీతాలు ఆలపించారు.

క్షయ వ్యాధి పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-వినుకొండ : స్థానిక ప్రభుత్వ వైద్యశాల ఆవరణ నందు ఆదివారం ప్రపంచ టీబీ డే దినోత్సవంలో సిబ్బందిచే ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వినుకొండ ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది, వినుకొండ టీబీ యూనిట్ సిబ్బంది, పీపీ యూనిట్ మలేరియా సిబ్బంది పాల్గొన్నారు. వినుకొండ ప్రభుత్వ ఆసుపత్రి సూపర్నెంట్ మాట్లాడుతూ క్షయ వ్యాధి పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని రెండు వారాలకు మించి దగ్గు లేదా జ్వరం బరువు తగ్గుట లక్షణాలు ఉన్నవారు కళ్లె పరీక్ష చేయించుకోవాలని, ఎక్స్ రే తీయించుకో వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ సూపర్నెంట్ ఎస్.కె అబ్దుల్ రజాక్, టీబీ యూనిట్ ఎం ఓ టి సి డాక్టర్ సౌమ్య, టిబి యూనిట్ సూపర్వైజర్లు ఎస్కే సుభాని, ఎంపీ ఎల్ ఎస్ రాజేశ్వరరావు, బిపి యూనిట్ సిబ్బంది, పాల్గొన్నారు.

ప్రజల మనస్సులను గెలిచేందుకే మంగళగిరిలో పోటీ

విశాలాంధ్ర-తాడేపల్లి : గత ఎన్నికల సమయంలో 21 రోజుల ముందు మంగళగిరిలో పోటీ చేసి ఓడిపోయా, ఇక్కడి ప్రజల మనసులను గెలవాలనే ఉద్దేశంతోనే ఓడినా నియోజక వర్గాన్ని అంటిపెట్టుకుని సేవలందిస్తున్నానని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి నియోజకవర్గం తాడేపల్లి వజ్ర రెసిడెన్సీ వాసులతో యువనేత ఆదివారం సమావేశమయ్యారు. లోకేష్ మాట్లా డుతూ అయిదేళ్లుగా సొంతగా 29సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నా తనను గెలిపిస్తే మంగళగిరిని అభి వృద్ధి, సంక్షే మం పేరు చెబితే మంగళగిరి గుర్తుకువచ్చేలా పని చేస్తానన్నారు. అయిదేళ్లలో ప్రణాళికా బద్ధంగా కృషి చేసి అన్ని సమస్యలను పరిష్కరిస్తానని, అవాంతరాలు సృష్టించడం ద్వారా పోలింగ్ ప్రక్రియను జాప్యం చేసేందుకు కుట్ర పన్నుతున్నారు. మంగళగిరి ప్రజలు అప్రమ త్తంగా ఉండి ఈ ఎన్నికల్లో ఓర్పు, సహనంతో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి. కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఆటోనగర్ స్థలాల కబ్జా కోసమే అడ్డగోలు జీఓలు

విశాలాంధ్ర-మంగళగిరి : టీడీపీ అధికారంలోకి రాగానే మోటారు రంగ కార్మికులను అన్నివిధాలా ఆదుకుంటామని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. ఉండవల్లి నివాసంలో ఆటోనగర్ వర్కర్స్ యూనియన్, ఏపీ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు, ఆటో కార్మికులు, ఆటో యూనియన్ ప్రతినిధులతో ఆదివారం లోకేష్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆటోనగర్‌లలో విలువైన స్థలాలను కాజేందుకే జగన్ ప్రభుత్వం జీఓ నెం.5, 6లను తెచ్చిందన్నారు. లక్షలాది మంది కార్మికుల జీవితాలతో ముడిపడి ఉన్న ఆ రెండు జీఓలను అధికారంలోకి వచ్చినవెంటనే రద్దుచేస్తామని చెప్పారు. మంగళగిరి ఆటోనగర్‌ను విస్తరించి, నిజమైన లబ్ధిదారులకు స్థలాలు, షాపులు కేటాయిస్తామన్నారు. ఒక చేత్తో పది రూపాయలు ఇచ్చి మరో చేత్తో వంద లాక్కుంటున్నారు. పెట్రో, డీజిల్ ధరలు పెరగడంతో భారంగా మారింది. ఆటో డ్రైవర్ల సంక్షేమానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆర్థిక చేయూతనిస్తామని లోకేష్ తెలిపారు.

మైనారిటీల సంక్షేమానికి టీడీపీ కృషి

విశాలాంధ్ర-పెదకాకాని : మైనార్టీల సంక్షేమానికి గతంలో టీడీపీ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేసిందని కానీ నేటి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఆ పథకాలన్నిటిని రద్దు చేసిందని పొన్నూరు మాజీ శాసనసభ్యులు దూళిపాళ్ల నరేంద్ర అన్నారు. ఆదివారం మండల కేంద్ర మైన పెదకాకాలోని పాతూరు సెంటర్‌లో ముస్లింలతో ప్రత్యేకమైన సమావేశం ఏర్పాటు చేశారు.

ఇంటర్మీడియెట్‌లో ప్రవేశానికై దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-కారంపూడి: స్థానిక మోడల్‌పాఠశాల, జూనియర్ కళాశాల నందు ఇంటర్మీడియెట్‌లో చేరదలచిన విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె నయోమి తెలిపారు. ఆదివారం కళాశాల వద్ద ఆమె మాట్లాడుతు 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ గ్రూపులలో చేరుటకు ఆన్‌లైన్ ద్వారా దర ఖాస్తు చేసుకోవాలన్నారు. సంబంధిత జిల్లాలో ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తి ంపు పొందిన పాఠశాలలో 10వ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులు అర్హులు అని తెలిపారు. విద్యాబోధన ఇంగ్లీషు మాధ్యమములో ఉంటుం దన్నారు. ఓసీ, బీసీలకు రూ.200లు, ఎస్సీ, ఎస్టీలకు రూ150లు పరీక్ష ఫీజుగా నిర్ణయించ బడినదన్నారు. 10వ తరగతి మార్కులమెరిట్ ద్వారా రిజర్వేషన్ నిబంధనల ప్రకారం ప్రవేశం కల్పించబడుతుందన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-దుర్గి : సమాజంలో పేద ప్రజల కోసం సేవా సంస్థలు, ట్రస్టులు నిర్వహించే సేవా కార్యక్రమాలు అభినందనీయమని తహశీల్దార్ జి.రజని కుమారి పేర్కొన్నారు. స్థానిక సత్యసాయి మందిరంలో ఆదివారం శంకర కంటి ఆసుపత్రి, నారాయణ సేవ అన్నదాన పథకం, పలుచూరి సత్యనారాయణ, జానీకమ్మ ట్రస్ట్ సంయుక్తంగా ఉచిత కంటి వైద్య శిభిరం ఏర్పాటు చేశారు. ఈ శిభిరాన్ని తహశీల్దార్ రజని కుమారి లాంఛనంగా ప్రారంభించారు. పలు ప్రాంతాల నుంచి కంటి రోగులు శిభిరంలో పాల్గొనగా శంకర కంటి ఆసుపత్రి వైద్యులు రుతిజా, ఆదిత్య రోగులకు కంటి పరీక్షలు జరిపి వారిలో కొంతమందిని కంటి శస్త్రచికిత్సలకు ఎంపిక చేశారు. మిగిలిన రోగులకు అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేశారు. శస్త్రచికిత్సలకు గుర్తించిన రోగులను ఆసు పత్రి బస్సులో శంకర కంటి హాస్పిటల్ తీసుకెళ్లారు. మధ్యాహ్నం రోగులకు నిర్వహకులు అల్పా హారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలుచూరి వెంకట సుబ్బారావు, పోలూరి నరసింహారావు, స్టేట్ బ్యాంకు మేనేజర్ గుండా వెంకటేశ్వరరావు, గాలి శ్రీను, వెలిదండి శ్రీనివాసరావు, చలవాది సత్యనారాయణ, అంగోతు శ్రీనివాసరావు, పలుచూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఈ వృద్ధురాలు డబ్బులు పోగొట్టుకుంది

విశాలాంధ్ర-వినుకొండ : సీసీ ఫుటేజీలో కనపడుతున్న ఈ వృద్ధురాలు గత మూడు రోజుల క్రితం వినుకొండ పట్టణములోని మాధవరావు హాస్పిటల్‌కి వచ్చి వైద్యం చేయించుకుని వెళ్ళింది. ఆమె కూర్చున్న చోట ప్లాస్టిక్ కవర్ మర్చిపోయింది. ఆ సంచిలో 35000 డబ్బులు ఉన్నాయి. ఈ వృద్ధురాలు ఎవరికైనా తెలిసి ఉంటే ఆమెను తీసుకొని మాధవ రావు ఆసుపత్రికి వస్తే డబ్బులు తిరిగి ఇవ్వటం జరుగుతుంది. పూర్తి వివరాల కొరకు 9490014315 సంప్రదించగలరు.

దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ

విశాలాంధ్ర-చిలకలూరిపేట : దేశాన్ని బ్రిటీష్ పాలకులు పాలించిన విధంగా కేంద్రంలోని బీజేపీ పరిపాలన ఉందని పలువురు వక్తలు ఆరోపించారు. ఆదివారం పట్టణంలోని సీపీఎం కార్యాల యంలో దేశభక్త ప్రజాతంత్ర ఉద్యమం(పీడీఎం) ఆధ్వర్యంలో భగత్‌సింగ్, రాజగురు, సుఖదేవ్‌ల వర్ధంతిని నిర్వహించారు. సభకు పీడీఎం పల్నాడు జిల్లా అధ్యక్షుడు షేక్ సత్తార్ అధ్యక్షత వహించారు. ముందుగా వారికి నివాళులర్పించిన అనంతరం వక్తలు మాట్లాడుతూ ప్రజలను విభజించు పరిపాలించు అన్న విధంగా మోదీ పాలన ఉందని మండిపడ్డారు. దేశంలో ప్రశ్నించే గొంతులను అణిచివేయడం, ప్రతిపక్ష పార్టీలను జైళ్లలో వేయడం పరిపాటిగా మారిందని విమర్శించారు. దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ అమలు చేస్తున్నారని, వీటిపై ప్రజాస్వామ్యవాదులు గళం విప్పాలని కోరారు. సమావేశంలో నవతరం పార్టీ అధ్యక్షుడు రావు సుబ్రమణ్యం, సామాజిక విశ్లేషకులు షేక్ కరిముల్లా, నాయకులు వై.వెంకటేశ్వరరావు, వెంకటేష్, పాల్గొన్నారు.

బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ

విశాలాంధ్ర-మాచర్ల: బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఆ పార్టీ నాయకులు, మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ యాగంటి మల్లికార్జున రావు, యనుముల కేశవరెడ్డి, కుర్రి శివారెడ్డి, విద్యా ధరణి మురళి పట్టణంలోని 24వ వార్డులో ఆదివారం పర్యటించారు. యాగంటి మల్లికార్జునరావు మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు పేద మధ్య తరగతి కుటుంబాలకు బాసటగా నిలుస్తాయన్నారు. ప్రజలు మార్పు కోరుకుంటు న్నారని, టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల ఆధ్వర్యంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా కొద్దిరోజుల్లో ప్రభు త్వం ఏర్పాటు కావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో గాజుల చిన్న వీరాంజనేయులు, మూడవత్ వజ్రం నాయక్, కంబంపాటి అనిల్, కోమటి వీరేశ్వరరావు, పేరమాల్ల పుల్లయ్య, మాదినేటి శాంతి, బండారు కృష్ణవేణి, కొమర లాల్‌కృష్ణ, నర్రా గురవా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గంగవరంలో యరపతినేని పర్యటన

విశాలాంధ్ర-గురజాల : మాజీ శాసనసభ్యుడు, తెలుగుదేశం-జనసేన-బీజేపీ ఉమ్మడి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు ఆదివారం గురజాల మండలంలోని గంగవరం గ్రామంలో పర్యటించారు. గ్రామంలో కొలువైయున్న వీరభద్ర స్వామి 30వ కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న యరపతినేని ఆలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం గంగవరం గ్రామంలో కాలు ఫ్యాక్చర్ అయ్యి చికిత్సపొందుతున్న గురజాల మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పేరుపోగు మరియబాబుని, అదేవిధంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న గంగవరం గ్రామమాజీ సర్పంచ్ పేరుపోగు శాంతమ్మని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు అడపా శ్రీనివాసరావు, గంగవరం గ్రామ టీడీపీ నాయకులు, జనసేన నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మట్టల ఆదివారం

విశాలాంధ్ర-రెంటచింతల : మండలంలోని క్రైస్తవులు మట్టల ఆదివారం పండుగను భక్తిశ్రద్ధలతో ఆదివారం జరుపుకున్నారు. క్రైస్తవులు తపస్సు కాలం 40 రోజుల తర్వాత వచ్చే వారాన్ని పవిత్ర వారంగా భావిస్తారు. ఈ పవిత్ర ఆదివారం(మాని కొమ్మల ఆదివారం)తో ప్రారంభమై ఈస్టర్‌తో ముగుస్తుంది. క్రీస్తు తాను సిలువపై ప్రాణార్పణం చేయడానికి ముందు యెరూషలేం పట్టణంలోకి ఏసుక్రీస్తు ప్రభువు ప్రవేశ సందర్భాన్ని పురస్కరించుకుని యూదుల సంప్రదాయం ప్రకారం ఖర్జూర మట్టలు గాలిలో ఊపుతూ ఆయనను స్తుతిస్తూ ప్రజలు స్వాగతం పలికిన నేపథ్యంలో మండలంలోని పలు క్రైస్తవ మందిరాలలో ప్రత్యేక ఆరాధన కార్యక్రమాలు నిర్వహించారు.

రొంపిచర్ల : మండలంలో ఆదివారం మట్టల ఆదివారం పండుగను క్రైస్తవ సోదరులు ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో గల చర్చిలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పాస్టర్లు మట్టల ఆదివారం పండుగ విశిష్టత గురించి వివరించారు. మండల కేంద్రమైన రొంపిచర్లలో గల బైబిల్ ఫెయిత్ లూథరన్ చర్చి, మిగిలిన గ్రామాలలో గల చర్చిల ఆధ్వర్యంలో గ్రామాలలో మట్టలతో క్రైస్తవ సోదరులు ర్యాలీ నిర్వహించారు. అన్ని వీధులలో క్రీస్తు గేయాలు ఆలపిస్తూ మట్టలతో ర్యాలీ నిర్వహించారు.